

## పారామెడికల్ కోర్సుకు దరఖాస్తులు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి రెండు సంవత్సరాల పారామెడికల్ కోర్సు డిప్లొమా ఇన్ఆప్తాల్మిక్ అసిస్టెంట్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.సుధామాధురి ప్రకటనలో తెలిపారు. కోర్సులకు సంబంధించిన వివరాలకు జీఎంసీ సంగారెడ్డి వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం 7382944897 నంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

### మిషన్ భగీరథ నీరు.. పరిశ్రమలకు!!

రంగాయపల్లిలో
నెల రోజులుగా నీటి ఎద్దడి
రోడ్డెక్కిన మహిళలు
అధికారులు పట్టించుకోవడం
లేదని ఆగ్రహం
బిందెలను పగులగొట్టి నిరసన



తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

7

### కస్తూర్బా పాఠశాలలో ఫుడ్‌పాయిజన్

పదమూడు మంది
విద్యార్థినులకు అస్వస్థత
జహీరాబాద్
ప్రభుత్వాస్పత్రికి తరలింపు
పాఠశాలను సందర్శించిన
డీఈవో వెంకటేశ్వర్లు



చికిత్స పొందుతున్న విద్యార్థినులు

7

### ఆరోగ్యానికి పెద్దపీట.. మిద్దెతోట

మూడేళ్లుగా మిద్దెపై
కూరగాయలు, పండ్లు
సాగు చేస్తున్న నీరజారెడ్డి
తాజా కాయగూరలతో
రుచికి రుచి.. సంపూర్ణ
ఆరోగ్యం



మిద్దెతోటలో డ్రాగన్‌ఫ్రూట్ మొక్క

7



కల్హేర్ మండలం ఫత్తేపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## తొలిరోజు 599 మెట్రిక్ టన్నులు

● సంగారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు షురూ ● తెరుచుకున్న 22 కేంద్రాలు

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లాలో వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. జిల్లాలో శుక్రవారం 22 కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రారంభమైంది. తొలిరోజు 599 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. జిల్లాలో మొత్తం 211 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. ఇందులో పీఏసీఎస్ నుంచి 94, ఐకేపీ ద్వారా 101, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 16 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో తొలిరోజు 599 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు. బాచేపల్లిలో 100 మెట్రిక్ టన్నులు, ఇందిరానగర్ 20 మెట్రిక్ టన్నులు, మహదేవ్‌పల్లి కేంద్రంలో 80 మెట్రిక్ టన్నులు, కల్హేర్ మండలం మునిగేపల్లిలో 40 మెట్రిక్ టన్నులు, కృష్ణాపూర్‌లో 78 మెట్రిక్ టన్నులు, జోగిపేట కేంద్రంలో 121 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు.



నర్సాపూర్ ఆసుపత్రిని సందర్శించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్

## వైద్య సేవలు మెరుగుపడాలి

రోగులతో మర్యాదగ వ్యవహరించాలి : వైద్యవిధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

నర్సాపూర్, అక్టోబరు 25: నర్సాపూర్ ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత మెరుగుపడాలని సిబ్బంది, డాక్టర్లు కచ్చితంగా సమయపాలన పాటించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల గురించి తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. డాక్టర్లు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చేవారిపట్ల మర్యాదగా ఉంటూ వారికి సేవా దృక్పథంతో సేవలందించాలని పేర్కొన్నారు. విధులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయనవెంట జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ శివదయాల్, నర్సాపూర్ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పావని, డాక్టర్లు మీర్జాబేగ్, రాజేష్, వంశి తదితరులు పాల్గొన్నారు.


## సమయపాలన పాటించాలి

● మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ ● పశువైద్యశాల, జిల్లా గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

మెదక్ అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. మెదక్ మండల పరిధి మాచవరంలోని పశువైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాక్సిన్ నిల్వచేసే గదిని, పశువైద్యశాల పరిసరాలను పరిశీలించారు. పశువైద్యులు సమయపాలన పాటించాలని, పశువులకు సకాలంలో వాక్సిన్ వేయాలని పేర్కొన్నారు. పశువులకు వ్యాధులు సోకకుండా తీసుకునే జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఆయన జిల్లాకేంద్రంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. లైబ్రరీలో ఇంటర్నెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠకుల కోసం నూతన పుస్తకాలు అందుబాటులోకి తేవాలని ఆయన నిర్దేశించారు.



మాచవరంలో పశువైద్యశాలను పరిశీలిస్తున్న కలెక్టర్



# కులమేంటి.. ఆదాయమెంత?

కులగణన, సామాజిక ఆర్థిక సర్వేకు సర్వం సిద్ధం

మెదక్ జిల్లాలో 1,523 బ్లాక్‌లు
ఒక్కో ఎన్యుమరేటర్ 150 కుటుంబాల సర్వే
కసరత్తు పూర్తిచేసిన యంత్రాంగం
కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక

*మెదక్ జిల్లాలో కులగణనకు అధికారులు కసరత్తు పూర్తిచేశారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, సామాజిక ఉపాధి, కులం వంటి అంశాలపై సర్వే చేపట్టాలని ఆదేశిస్తూ సర్కారు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. 60 రోజులు పాటు కొనసాగే ఈ ప్రక్రియలో ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 160 కుటుంబాలు కేటాయించనున్నారు. కులగణనకు ప్రత్యేక యాప్ రూపొందించినట్లు సమాచారం.*

మెదక్ అర్బన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కుటుంబాల (ఎన్యూమరేషన్ బ్లాక్‌లు)ను ఇప్పటికే గుర్తించి, అక్కడ సర్వే చేసేందుకు ఎంతమంది అవసరమనేది అంచనాకు వచ్చారు. పంచాయతీరాజ్, మునిసిపల్, ఐసీడీఎస్ శాఖలకు చెందిన సిబ్బందిని ఎన్యుమరేటర్లుగా ఎంపిక చేశారు. సూపర్వైజర్లుగా 156 మంది మండల స్థాయి అధికారులను నియమించనున్నారు. ఈ వివరాలను కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించనున్నారు.

### 2,11,389 ఇళ్లలో సర్వే

జిల్లా యంత్రాంగం సర్వేకు అవసరమైన వివరాలను సేకరించారు. జిల్లాలో 21 మండలాలు, రెవెన్యూ గ్రామాలు 381, మొత్తం ఇళ్లు 2,11,389కు పేగా ఉన్నట్లు గుర్తించారు. వీటిని 1,523 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించారు. బ్లాక్‌కు ఒకరు చొప్పునఎన్యుమరేటర్లను, 155 సూపర్‌వైజర్లను నియమించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీలు, పంచాయతీ కార్యదర్శులు, వారు సరిపడని పక్షంలో ఈజీఎస్ సిబ్బందిని కూడా తీసుకోనున్నారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 160 కుటుంబాలను కేటాయించనున్నారు. సదరు ఎన్యుమరేటర్ తమ పరిధిలోని ప్రతీ ఇంటికి వెళ్లి మీ కులమేంటి? భూమి ఉందా?ఆదాయం ఎంత? రాజకీయంగా ఏమైనా పదవులు చేపట్టారా? ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా? వంటి వివరాలతో పాటు ఆ కుటుంబ సభ్యుల సమగ్ర సమాచారాన్ని సేకరించనున్నారు. ఈ సర్వే తీరును పర్యవేక్షించేందుకు గానూ 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో, ఎంఈవో స్థాయి మండల అధికారులను సూపర్‌వైజర్లుగా నియమించనున్నారు. ఇందుకు కోసం 155 మంది జాబితాను సిద్ధం చేశారు. జిల్లాకు అవసరమైన వివరాలన్నింటినీ కలెక్టర్ ప్రభుత్వానికి పంపించున్నారు. ప్రభుత్వ ఆమోదం లభించిన అనంతరం వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

### ఎన్నికల హామీ మేరకు..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ ఎస్టీలతోపాటు ఇతర వెనుకబడిన వర్గాలకు జనాభా దామాషా ప్రకారం ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి పరంగా ప్రయోజనాలు కల్పించాలని సంకల్పించింది. ఇందుకోసం ఆయా కులాల వారీగా జనాభా, ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే నిర్వహించాలని ఈ ఏడాది ఫిబ్రవరి 4న రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 10న సర్వేకు ఆదేశిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణంగా జనాభా గణన ప్రతి పదేళ్లకోసారి చేపట్టాలి. కానీ చివరి సారిగా

తరువాయి 8వ పేజీలో..

## కాస్త పనులు పూర్తి చేయరూ!

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 50 శాతం నిధులు ముందస్తుగా ఇచ్చిన ఫలితం

జిల్లా అధికారులు ఆదేశించినా..
ఎక్కడి పనులు అక్కడే
బినామీ పేర్లతో కాంట్రాక్టర్ అవతారమెత్తిన ఎమ్మార్పీ
పనులు పూర్తి చేయాలని అధికారుల బతిమిలాట



అల్లాదుర్గం మండలం నీలకంఠపల్లి ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా మరమ్మతులు చేసినట్లు చెబుతున్న మరుగుదొడ్డి

*ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది. సర్కారు బడులను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నత్తనడకన సాగుతున్నాయి. గుత్తేదార్లకు అడ్వాన్సుగా 50 శాతం నిధులు విడుదల చేస్తే పనులు వేగంగా సాగుతాయని అనుకుంటే తూతూమంత్రంగా పనులు చేపట్టి మిగిలిన పనులు గాలికి వదిలేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.*

అల్లాదుర్గం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : అల్లాదుర్గం మండలంలోని 20 పాఠశాలలకు అమ్మఆదర్శ పథకం ద్వార ప్రభుత్వం రూ.60 లక్షలు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నిధులతో పాఠశాలలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యం, రిపేర్లు చేయవలసి ఉంది. అయితే ఈ పనులను చేపట్టిన గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తూతూమంత్రంగా పనులు చేపట్టినట్టు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తాగునీటి సంపులను నిబంధనలకు విరుద్ధంగా రింగులతో నిర్మించారని ఆరోపిస్తున్నారు కొన్ని తరగతి గదుల్లో పాత బండలకే సిమెంటు వేసి కొత్తగా చేసినట్టు చేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పనులను జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య గత ఆగస్టు నెలలో ఈ పనులను పరిశీలించగా పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వం ఆదేశించిన విదంగా పనులు చేపట్టకపోవడం, నాణ్యత పాటించకపోవడంపై ఆయన గుత్తేదార్లు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా పనులను తిరిగి చేపట్టాలని, అసంపూర్తి పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెండు నెలలైనా ఆ పనులు ముందుకు సాగడంలేదు. మండలంలోని ఓ ఎమ్మార్పీ బినామీ పేర్లతో కాంట్రాక్టు పనులు చేపడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అతడు చేస్తున్న పనులు నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంగా ఉన్నాయనే ఆరోపణలున్నాయి.

### ఒత్తిడి తాళలేక బదిలీ చేయించుకున్న హెచ్‌ఎం

అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులకు ముందస్తుగా 50 శాతం నిధులు విడుదల చేయగా మిగిలిన నిధులనూ విడుదల చేయాలని గుత్తేదారు ఒత్తిడి చేయడంతో మండలంలోని ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బదిలీ చేసుకున్నట్టు ఆరోపణలున్నాయి. పనులు పూర్తికాకపోవడమేకాకుండా సంబంధిత అధికారులు రికార్డు చేయకుండా నిధులు ఎలా మంజూరు చేస్తామని సదరు హెచ్‌ఎం ప్రశ్నించడంతో కాంట్రాక్టర్ రాజకీయ పలుకుబడితో ఒత్తిడి చేయడంతో బదిలీ చేసుకొని వెళ్లిపోయారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాగా, పనులను పూర్తిచేయాలని ఒత్తిడి చేస్తున్నా కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదని పంచాయతీ రాజ్ ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

## పార్లమెంటరీ సహకారశాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా సురేష్ షెట్కార్



ఎంపీ సురేష్ షెట్కార్

నారాయణఖేడ్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటరీ సహకారశాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ నియమితులయ్యారు. కేంద్ర సహకార, హోంశాఖ మంత్రి అమిత్ షా చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో తొమ్మిది మంది లోక్‌సభ సభ్యులతో పాటు నలుగురు రాజ్యసభ సభ్యులు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కమిటీలో ఇద్దరు కేంద్ర సహకారశాఖ సహాయ మంత్రులతో పాటు మరో ఇద్దరు సహాయ మంత్రులకు సభ్యులుగా చోటు దక్కింది. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కార్‌కు కమిటీలో స్థానం దక్కడంపై నారాయణఖేడ్ ప్రాంత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## వినూత్న ఆలోచనలకు వేదిక స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్

ప్రతీ పాఠశాల నుంచి పాల్గొనాలి : డీఈవో



డీఈవో వెంకటేశ్వర్లు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : వినూత్న ఆలోచనలకు స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ చక్కటి వేదిక అని సంగారెడ్డి డీఈవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6-12వ తరగతి విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఉన్న పాఠశాలలు ఈ మారథాన్‌లో పాల్గొనడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఒకే పాఠశాల నుంచి నుంచి పాల్గొనే జట్ల సంఖ్యపై ఎటువంటి పరిమితి ఉండదన్నారు. ప్రతీ పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు వారి పాఠశాల నుంచి పాల్గొనే అన్ని జట్లకు ఫోకల్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ అనేది ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ లాంటిదని, విద్యార్థి బృందాలు అభివృద్ధి చేసిన ఆవిష్కరణలు పోటీ థీమ్‌లలో ఒకదానితో సమలేఖనం చేయబడతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్, కోర్సు పూర్తి చేయడం, ఐడియా, ప్రోటోటైపింగ్ సమర్పణ చేయడానికి ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచించారు. నవంబరు 30 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొనేల ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సందేహాలుంటే జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డిని 6302290235 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## పెండింగ్ కేసులను పరిష్కరించాలి

ఎస్‌ఐలతో సమీక్షలో మెదక్ ఎస్పీ

నర్సాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నర్సాపూర్ సర్కిల్ పరిధిలోని ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సూచించారు. సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలతో నర్సాపూర్ సీఐ కార్యాలయంలో డీఎస్పీ వెంకట్‌రాంరెడ్డి, సీఐ జాన్‌రెడ్డిలతో కలిసి శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. 100 నంబర్‌కు వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఫిర్యాదులు చేయడానికి స్టేషన్లకు వచ్చేవారిపట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు.



సంగారెడ్డి జీజీహెచ్ ప్రాంగణంలో సాగుతున్న క్రిటికల్‌కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులు

## క్రిటికల్ కేర్ యూనిట్.. చకచకా

రూ. 23.75 కోట్లతో భవన నిర్మాణ పనులు
త్వరలో అందుబాటులోకి అత్యవసర వైద్య చికిత్సలు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో 50 పడకలతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో రూ.23.75 కోట్లతో మూడంతుస్థుల భవన నిర్మాణాన్ని గతేడాది ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 70 శాతం పనులు పూర్తవగా మిగతా పనులు ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసి అప్పగించాలనే లక్ష్యంతో నిర్మాణ సంస్థ ఉన్నది. ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారితో పాటు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నవారికి అత్యాధునిక, అత్యవసర వైద్య సేవలందించి ప్రాణాలు కాపాడేందుకు క్రిటికల్ కేర్ యూనిట్ దోహదపడనుంది. సంగారెడ్డి పైనుంచి వెళ్లే రెండు హైవేల్లో నిత్యం అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుంటాయి. సాధారణ, తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను వైద్య సేవల కోసం జీజీహెచ్‌కే తీసుకొస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉంటే హైదరాబాద్‌లోని పెద్దాస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. క్రిటికల్ కేర్ అందుబాటులోకి వస్తే ప్రమాద బాధితులకు ఇక్కడే వైద్య చికిత్సలు అందనున్నాయి.

### మొదటి గంటలో ప్రాణాలు నిలిపేందుకే



ప్రమాదాల్లో గాయపడినవారికి మొదటి గంటలోనే బాధితులకు వైద్యం అందజేసేందుకు క్రిటికల్ కేర్ యూనిట్ ఉపయోగపడుతుంది. క్షతగాత్రులకు ప్రాణహాని తప్పే అవకాశముంది.

-అనిల్‌కుమార్, జీజీహెచ్ సూపరింటెండెంట్

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల




**దేవి** 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - చందానగర్ |
| ఎ.ఎం.బి - గచ్చిబౌలి | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినీటౌన్ - మియాపూర్ |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మంజీరామాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | మంత్రామాల్- అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధా - శాలిబండ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| గలేరియా - పంజాగుట్ట | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ప్రైమాల్ - సనత్‌నగర్ |
| బికాన్ - హైటెక్‌సిటీ | ఏషియన్ సత్యం- అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ |
| ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల




**సప్తగిరి** 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - చందానగర్ |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినీటౌన్ - మియాపూర్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్- అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| బికాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ప్రైమాల్ - సనత్‌నగర్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | టివోలి - సికింద్రాబాద్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్ |
| ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |

GLOBAL CINEMAS RELEASE

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల




**సంధ్య** 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - చందానగర్ |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినీటౌన్ - మియాపూర్ |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |
| ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్- అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట |
| గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి |
| బికాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ప్రైమాల్ - సనత్‌నగర్ |
| పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | టివోలి - సికింద్రాబాద్ |
| పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్ |
| ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి |
| జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్ |
| ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |
| జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |

GLOBAL CINEMAS RELEASE



నేడే చూడండి
**దేవి** 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.45,6.00,9.30
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30

SUPER HIT నేడే చూడండి




PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.05pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm

ఎస్2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | తిరుమల - మహబూబ్‌నగర్

NTR CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి




**సప్తగిరి** 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.15,6.15 | అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,6.15

| | |
|---|---|
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.55am | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am |
| PVR గలేరియా - పంజాగుట్ట 11.00am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.55am | సినిమాస్ - బాలానగర్ 11.10am |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40am | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15pm |
| INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.45pm | శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.40am |

ఎస్2 - వరంగల్ | సినిమాస్ - ఆర్మూర్ | ఎస్.ఆర్ 70 - మంథని | శ్రీదేవి - కొత్తకోట | కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
శ్రీనివాస - కరీంనగర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్ | భువనేశ్వరి - జనగాం | నటరాజ్ 70 - సంగారెడ్డి
గీతా - నిజామాబాద్ | పాండురంగా 70 - షాద్‌నగర్ | తిరుమల - ములుగు | మానితార - జమ్మికుంట | రామకృష్ణ 70 - నకిరేకల్
వేణుమాల్ - నిజామాబాద్ | మహాలక్ష్మి - గోదావరిఖని | వెంకటరమణ - జడ్చర్ల | కాకతీయ - పరకాల | ఊర్వశి 70 - భూపాలపల్లి
GHR కాంప్లెక్స్ - కోదాడ | శ్రీరామ్ సినిమాస్ - మిర్యాలగూడ | శ్రీనివాస - నర్సాపూర్ | NTR CINEMAS




**సంధ్య** 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

| | |
|---|---|
| మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00 | శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15 |
| ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | తాళ్లూరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15 |
| మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00 | వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్ |
| అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,9.15 | 11.00,2.00,6.00,9.00 |

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.25,3.05,8.15 | జిఎస్ఎమ్ - మదీనగూడ 12.00,4.50,10.40 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25,4.40 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.45,4.40,7.20 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.15,10.40 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.40 |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30,8.00 | సినిమాస్ - బాలానగర్ 4.30,10.20 |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.30,8.30 | సినిమాస్ - చందానగర్ 11.30,7.40 |
| ఆర్.కె. - బంజారాహిల్స్ 7.55pm | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,8.15 | సినీటౌన్ - మియాపూర్ 11.30,8.00 |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05 | మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,8.20 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00,7.20 |
| గలేరియా - పంజాగుట్ట 7.20,10.10 | సుధా - శాలిబండ 12.00,5.20 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.00pm |

GLOBAL CINEMAS RELEASE




2డి తెలుగు వర్షన్

| | | |
|---|---|---|
| గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00 | ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 |

జిపిఆర్ - కూకట్‌పల్లి 11.00,4.45,7.45,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.00am

3డి హిందీ వర్షన్

రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15 | తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

| | |
|---|---|
| PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,5.20 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 5.55pm |
| ఎం.పి మాల్ - కాచిగూడ 10.10,4.05,10.00 | సుధా థియేటర్ - శాలిబండ |
| నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.20pm | 12.30,1.10,3.00,3.40,5.30, |
| మంత్రామాల్ - అత్తాపూర్ | 6.10,8.00,8.40,10.30,11.10 |
| 1.00,2.30,6.00,7.30,8.30,11.00,11.10 | మూవీమ్యాక్స్ - మౌలాలి 3.45pm |

2డి హిందీ వర్షన్

స్వప్న 70 - కాటెదాన్ 11.15,2.15,6.00,9.00
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00pm

3డి ఇంగ్లీష్ వర్షన్

వెంకటరమణ పద్మావతి 70 - కాచిగూడ 11.15,6.15,9.15
శ్రీసాయిరాం 70 ఎ/సి - మల్కాజ్‌గిరి 6.30,9.45

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.15,1.35,4.00,6.25,8.50,11.15 | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,11.15,2.50,4.25,7.55,8.25,10.40,11.00 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,10.30 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,12.45,3.10,4.55,5.35,8.00,10.00,10.25 | ఎం.పి మాల్ - కాచిగూడ 11.45,2.00,8.05,10.40 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.00,2.30,7.30,10.00 |
| ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 11.05,1.55,7.35,10.30 | జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,2.40,4.30,9.40,10.40 | సినిమాస్ - బాలానగర్ 5.00,7.30,10.00 |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | నెక్లెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - చందానగర్ 5.00,7.30,10.00 |

SONY PICTURES RELEASE THRU NVR CINEMA 9966963111

SUPER HIT నేడే చూడండి




**శాంతి** 70 - నారాయణగూడ 11.00,2.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am
మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

| | |
|---|---|
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45pm | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm |
| PVR గలేరియా - పంజాగుట్ట 2.05pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm |
| PVR బికాన్ - హైటెక్‌సిటీ 1.55pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40am |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.10pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20pm |
| PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.15pm | సినిమాస్ - చందానగర్ 10.20pm |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.10pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20pm |

ఎస్2 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల 70 - గజ్వేల్
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | మిరాజ్ సినిమాస్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | PVN 70 - నల్గొండ | - రాయచూర్

MG MOVIES 9989522999




మలయాళం వర్షన్

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45pm | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.45,10.40 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.20pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.10pm |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.20pm | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00pm |
| PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.45pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 7.15pm |
| INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50pm | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 7.50,10.50 |
| మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.45pm | |




**శాంతి** 70 - నారాయణగూడ 6.00,9.00

| | |
|---|---|
| అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,6.30 | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.20 |
| తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 2.00,9.00 | సెన్సేషన్ సప్తశైల - ఖైరతాబాద్ 11.30,6.15 |
| ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70 - కాటెదాన్ 11.15,6.00 |
| మహాలక్ష్మి 70 - కొత్తపేట 2.30,9.45 | ముకుంద్ 70 - మేడ్చల్ 2.15,9.15 |

| | |
|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.50,7.50,10.50 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.00,10.30 |
| ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.40,7.20 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.35,7.35 |
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35,10.45 |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.30,11.00 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25,7.30 |
| PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.25,1.30,10.45 |
| PVR గలేరియా - పంజాగుట్ట 4.05pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,10.35 |
| PVR బికాన్ - హైటెక్‌సిటీ 1.55pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.10pm |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00pm | సినిమాస్ - బాలానగర్ 10.10pm |

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 3వ వారం



విజయవంతమైన 3వ వారం




| | |
|---|---|
| భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 2.30,9.30 | శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00 |
| లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.20,6.20 | లక్ష్మీ కమలం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 |
| ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,9.45 | టివోలి - సికింద్రాబాద్ 10.15,4.30,10.50 |
| తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.15pm |
| వెంకటరమణపద్మావతి - కాచిగూడ 10.30,4.40 | షా షహెన్‌షా - చింతల్ 9.45pm |

విజయవంతమైన 5వ వారం




**సుదర్శన్** 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.15,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00
SVC ఈశ్వర్ 70ఎంఎం ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00

| | | |
|---|---|---|
| ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.30,7.55,10.40 | ఎం.పి మాల్ - కాచిగూడ 11.20,6.40 హిందీ: 3.00,10.20 | ఏషియన్ రాధిక - కాప్రా 1.20pm |
| ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,3.55,7.10,10.30 | జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,3.00,6.40,10.20 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.20pm |
| సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30,11.00 | నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20,6.40,10.20 హిందీ: 3.00pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25pm |
| ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,7.35,11.00 4DX: 1.50pm | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.20,3.00,6.40,10.20 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 6.40pm |
| ఆర్.కె. - బంజారాహిల్స్ 4.10pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,7.20 | సినిమాస్ - బాలానగర్ 7.00pm |
| ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.45,10.20 | | సినిమాస్ - చందానగర్ 6.40pm |
| గలేరియా - పంజాగుట్ట 12.40,7.25,11.00 | | సినీటౌన్ - మియాపూర్ 4.40pm |
| | | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.50pm |
| | | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15,10.30 |

క్రైం కార్నర్

## చోరీకి పాల్పడిన మహిళలపై కేసు

కల్హేర్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన కల్హేర్‌లో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు మహిళలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కల్హేర్ ఎస్‌ఐ వెంకటేశం శుక్రవారం తెలిపారు. కల్హేర్‌కు చెందిన బత్తిని పద్మ భర్త సంగయ్యతో కలిసి ఈ నెల 15న ఇంటికి తాళం వేసి సోయా పంట కోయడానికి వెళ్లారు. ఈ సమయంలో కల్హేర్‌కు చెందిన మీసాల గంగవ్వ, శేగోళ్ల చంద్ర కళ, అల్లాపురం ఉమా ఆ ఇంటిలోకి చొరబడి పెట్టెలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెల తాడు, ఐద మాసాల బంగారు కమ్మలు, 20 తులాల వెండి కడియాలు, 10 తులాల వెండి పట్టి గొలుసులు, రూ.30 వేల నగదును తస్కరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి నిందితుల నుంచి చోరీ సొత్తు రికవరీ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## పాముకాటుకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

గజ్వేల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పాముకాటుతో వ్యక్తి మృతిచెందిన సంఘటన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని క్యాసారంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వడ్డారం బాల్‌చంద్రం(32) ఈ నెల 23 రాత్రి నిద్రిస్తుండగా 12.30గంటల సమయంలో పాటు కాటు వేసింది. వెంటనే ములుగు మండలం లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ బి.సైదా తెలిపారు.

## గుండెపోటుతో..



రవి(ఫైల్)

మనోహరాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నడుచుకుంటూ వెళ్తుండగా గుండె పోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన తప్పెట రవి (54) శుక్రవారం ఉదయం మనోహరాబాద్ గ్రామంలోని బాలాజీ పార్కుకు వాకింగ్ కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. నడుస్తున్న క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమచారం అందుకున్న కుటంబీకులు, పోలీసులు అక్కడికి చేరుకుని రవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవి కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధి బాధపడుతూ మందులు వాడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తమ్ముడు తప్పెటి హరి బాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఆరోగ్యానికి పెద్దపీట.. మిద్దెతోట

- మూడేళ్లుగా మిద్దెపై కూరగాయలు, పండ్లు సాగు చేస్తున్న నీరజారెడ్డి
- సేంద్రియ ఎరువుల వినియోగం
- తాజా కాయగూరలతో రుచికి రుచి.. సంపూర్ణ ఆరోగ్యం

కొడిపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : నేడు సాగులో మోతాదుకు మించి రసాయనిక మందులు, ఎరువుల వినియోగం సర్వ సాధారణమైంది. అలా పండించిన కూరగాయలు, పండ్లు తినడంతో చిన్న వయస్సులోనే అనేక రోగాలు దరి చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో తన కుటుంబానికి తాజా కూరగాయాలు, పండ్లు అందించాలనే ఆలోచనే ఆమెను మిద్దెతోట సాగు చేపట్టేలా చేసింది. కూరగాయలు, పండ్లే కాదు పసుపు, చింతపండు, అల్లం, పూలు కూడా పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నది. రెండు అంతస్తుల ఇంటి మిద్దెపై మూడేళ్లుగా సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ తన కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని చేకూర్చుతున్న కొడిపల్లి మండల కేంద్రానికి చెందిన మట్ట నీరజారెడ్డిపై ప్రత్యేక కథనం.

### రూ.4లక్షలతో..

1992 సంవత్సరంలో తన ఇంటి ఆవరణలో చిన్న చిన్న సంచులలో ఇంటికి సరిపడా కూరగాయాల సాగు చేసేది. ఇదే క్రమంలో మూడు సంవత్సరాల నుంచి రెండు అంతస్తుల మిద్దెపై సుమారు 450 గజాల స్థలంలో ప్లాస్టిక్ బకెట్లు, సంచులు, పెద్ద పెద్ద కుండీలు సిమెంట్ ఇటుకలతో రూ.4 లక్షల వరకు ఖర్చు చేసి తోటల సాగుకు అనువుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. కోతుల బెడద నుంచి మొక్కలను కాపాడుకునేందుకు గ్రిల్స్ కూడా పెట్టించారు. ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకుండా మట్టి, పశువుల పేడ వంటి సేంద్రియ ఎరువులతోనే సాగు చేస్తున్నారు. తన కుటుంబానికి సరిపడేలా అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నారు.

### ఏమేమీ పండిస్తున్నారంటే..

టమాటా, వంకాయ, బెండకాయ, మిరపతోపాటు తీగజారే దొండకాయ, బీరకాయ, సోరకాయ, కాకర, చిక్కుడు కూరగాయలను కూడా పండిస్తున్నారు. మునగ కాయలు, గోంగూర, తోట కూర, పాలకూర, చుక్కకూర, పూదిన, కోతిమీర, చెనంగి, కరివేపాకును సాగు చేస్తున్నారు. అలాగే జామ, అంజీర్, స్టార్, డ్రాగన్, సపోట, దానిమ్మ, నిమ్మ, అపిల్ బేర్, బొప్పాయి, ప్యాషన్, అరటి వంటి పండ్లతో పాటు చింత పండు, మిరియాలు, పత్తి సాగు చేస్తూ ఔరా అనిపిస్తున్నారు. ఇక పూలైతే లెక్కనేలేదు. బంతిపూలు, చామంతి, గులాబీ, కనకంబారాలు, శంఖం, మల్లె, జాజి మల్లె తదితర రకాల పూలు పండిస్తున్నారు.

**బయటం కొనడం బంద్ : నీరజారెడ్డి**

తమ కుటుంబానికి అవసరమైన కూరగాయలు, పండ్లు తమ మిద్దెపైనే పండించుకుంటున్నాం. దీంతో గత మూడేళ్లుగా తాను కూరగాయలు కొన్న దాఖాలులేవు. నిత్యం ఉదయం చెట్లకు నీరు పెట్టడం చాలా సంతోషంగా ఉంటుంది. పెరటి, మిద్దె తోటలతో కుటుంబానికి నాణ్యమైన కూరగాయలు అందించడమే కాకుండా కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇచ్చినట్లు అవుతుంది.



బంతిపూల మొక్కలు చూపిస్తున్న నీరజారెడ్డి

### పసుపు, అల్లం ప్రత్యేకం

గత సంవత్సరం మిద్దెపై 30 కేజీల పచ్చి పసుపు దిగుబడి వచ్చిందని నీరజారెడ్డి తెలిపారు. దీన్ని ఉడక బెట్టడంతో తమ కుటుంబానికి సంవత్సరానికి సరిపడా 10 కేజీల వరకు వచ్చినట్లు చెప్పారు. ఈ సంవత్సరం 50 కేజీల పసుపు పండించడమే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. మిద్దె తోటలో పండించిన కూరగాయలు, పండ్లు ఎంతో రుచికరంగా ఉండడంతోపాటు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని చెప్పారు. పచ్చి పసుపు మహిళలకు ఎంతో మేలు చేస్తుందని, పచ్చి అల్లం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని చెప్పుకొచ్చారు.



బేబి టమాటా మొక్కలు



పసుపు మొక్కలు

క్రైం కార్నర్

# పాత కక్షలతో కడతేర్చారు

- వ్యక్తి హత్య కేసును ఛేదించిన పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్ట్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మహేష్‌గౌడ్

సదాశివపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : సదాశివపేటలో ఈ నెల 21న జరిగిన వ్యక్తి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు వ్యక్తులు పాత కక్షలతోనే వ్యక్తిని దారుణంగా హత్య చేసినట్లు విచారణలో తేలింది. వివరాలలోకి వెళ్తే.. సదాశివపేటలోని సిద్ధాపూర్ కాలనీ చెందిన అనీల్‌రాజ్ గత ఆదివారం రాత్రి హత్యకు గురయ్యాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు అజయ్ రాజ్, రాజేశ్ నిందితులుగా గుర్తించారు. రెండు సంవత్సరాల క్రితం అజయ్ రాజ్ తల్లి చనిపోవడానికి అనీల్ రాజు కారణమని, అంతేకాకుండా సదాశిపేట పట్టణానికి చెందిన రాజేష్ తన కుటుంబం అనీల్ రాజు వల్లనే విడిపోయిందన్న కారణంతో పగ పెంచుకున్నారు. అనీల్ రాజును ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని గత ఆదివారం రాత్రి పేకాట ఆడుదామని సిద్ధాపూర్‌కాలనీలోని రేకుల షెడ్డులోకి తీసుకెళ్లారు. పేకాట ఆడాక అనిల్ రాజును అజయ్ పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో పొడవగా.. రాజేష్ అతడికి సహకరించాడు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మహేష్‌గౌడ్ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ముఖ్య పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ జావిద్, అఫ్జల్, కానిస్టేబుళ్ల వెంకటేశం, హోంగార్డులు వీరేశం, రమేష్‌ను డీఎస్పీ సత్తయ్య అభినందించారు.

## ఇద్దరు దొంగలు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌ఐ అభిలాష్

కోహెడ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను ఎస్‌ఐ అభిలాష్ శుక్రవారం వెల్లడించారు. కోహెడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి వాహనం వదిలి పారిపోతున్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన రేగుల శ్రీనివాస్, అతని స్నేహితుడు పెసరు పరశురాములు పలు ఆలయాల్లో చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. శనిగరంలోని పెద్దమ్మ ఆలయం, చెంచల్‌చెరువుపల్లిలోని సీతారామచంద్రస్వామి ఆలయం, కూరెళ్లలోని ఎల్లమ్మ ఆలయం తలుపులను పగులగొట్టి హుండీల డబ్బులు, దేవత మూర్తుల మెడలో ఉన్న బంగారు ఆభరణాలు దొంగలించినట్లు నిందితులు చెప్పారు. అలాగే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, గన్నేరువరం మండలాల్లోని పలు గ్రామాల్లోనూ దొంగతనాలు చేసినట్లు తెలిపారు. చోరీ సొత్తును వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ అనే వ్యక్తికి విక్రయించారు. షేక్ ఇమామ్ నుంచి బంగారం రికవరీ చేసి ఇతనితోపాటు ఇద్దరు దొంగలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## దొంగకు రిమాండ్



కేసు వివరాలు వెల్లడిస్తున్న తొగుట సీఐ లతీఫ్

రాయపోల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తొగుట సీఐ లతీఫ్ తెలిపారు. రాయపోల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వెల్లడించిన వివరాల ప్రకారం అనాజీపూర్ గ్రామానికి చెందిన కొనేరు యాదగిరి మద్యానికి బానిసై డబ్బుల కోసం బైకులను దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. 15 రోజుల క్రితం మరో వ్యక్తితో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి బాహూజీనగర్‌లో రోడ్డు పక్కన నిలిచి ఉంచిన బైకు తాళాలు పగులగొట్టి దొంగిలించారు. ఆ బైకును అనాజీపూర్‌లో ఓ వ్యక్తికి విక్రయించి డబ్బులతో జల్సాలు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 18న మధ్యాహ్నం రాయపోల్ వైన్స్‌లో మద్యం తాగి జీఎల్‌ఆర్ ఫంక్షన్‌హాల్ ఎదుట ఆపి ఉంచిన స్కూటీని దొంగిలించారు. శుక్రవారం స్కూటీని హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తూ అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనాలు బయటపడ్డాయని సీఐ వివరించారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఆదర్శం.. ఆ టీచర్

- భార్య మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
- గతంలో తండ్రి మృతదేహం కూడా..



రుక్మిణి (ఫైల్)

హత్నూర, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మృతి చెందిన తన భార్య మృతదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించి తన ఔనత్యాన్ని చాటుకున్నాడు ఉపాధ్యాయుడు. హత్నూర మండలం గుండ్ల మాచునూర్‌నూర్ గ్రామానికి చెందిన సాయమొల్ల చంద్రయ్య హత్నూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. తన చిన్నతనం నుంచే సామాజిక రంగాలలో చురుకైన పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతున్నాడు. శుక్రవారం ఉదయం ఆయన భార్య సాయమొల్ల రుక్మిణి(51) శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందింది. పుట్టెడు దుఃఖంలోనూ సామాజిక దృక్పథంలో ఆలోచించి ఆమె మృతదేహాన్ని సంగారెడ్డి సమీపంలోని ఎంఎన్‌ఆర్ మెడికల్ కళాశాలకు విద్యార్థుల పరిశోధన నిమిత్తం అప్పగించారు. 2019 సంవత్సరంలో ఆయన తండ్రి సాయమొల్ల పోచయ్య మృతదేహాన్ని కూడా కళాశాలకు అప్పగించి ఆదర్శంగా నిలిచారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపేదే జర్నలిజం

- జర్నలిస్టుల వర్క్‌షాప్‌లో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు





వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

మెదక్ అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేదే జర్నలిజమని, విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోల ఆధ్వర్యంలో జర్నలిస్టులకు నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ప్రముఖ ప్రాత వహిస్తున్నారన్నారు. వారు రాసే ప్రతీ వార్త పేద ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలనానరు. వివిధ అవసరాల కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు వచ్చే విద్యార్థినులు, మహిళలకు మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సంతలు నిర్వహించే ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. ఇలాంటి వాటిపై జర్నలిస్టులు వార్తలు రాసి సమాజానికి మేలు చేయాలని కోరారు.

**నిజమైన వార్తలు ప్రచురించాలి:**

**- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్**

జర్నలిజలం చాల ప్రవితమైన వృత్తి అని, నిజమైన వార్తలు ప్రచురించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సమాజంలోని వివక్ష, మూఢనమ్మకాలు, సామాజిక బహిష్కరణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



చికిత్స పొందుతున్న విద్యార్థిని

# న్యాల్‌కల్ కస్తూర్బాలో ఫుడ్ పాయిజన్

**13 మంది విద్యార్థినులకు అస్వస్థత**

జహీరాబాద్/న్యాల్‌కల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం ఫుడ్ పాయిజన్ అయ్యి 13 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వణుగు, నిరంతర పొడిదగ్గుతో ఇబ్బంది పడుతున్న వారిని జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విషయం తెలియగానే విద్యార్థినుల తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకున్నారు. 13 మందిలో ఐదుగురు కోలుకోగా వారిని డిశ్చార్జి చేశారు. మిగిలిన 8 మంది ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఫుడ్ పాయిజన్ కారణంగానే విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న డీఈవో వెంకటేశ్వర్లు పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్, సిబ్బందిని ఆదేశించారు. ఫుడ్‌పాయిజన్‌కు నూనె, కలుషిత నీరే కారణమై ఉంటుందన్న అంచనాకు వచ్చారు. విద్యార్థినులకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. డీఈవో వెంట ఎంపీడీవో రాజశేఖర్, ఎంఈవో మారుతీ, కేజీబీవీల ప్రత్యేక అధికారి రుబీనాపర్వీన్, సీహెచ్‌వో వెంకటేశం తదితరులున్నారు.



చికిత్స పొందుతున్న విద్యార్థినులు

# రెండు చోట్ల భారీ అగ్ని ప్రమాదాలు

- చిన్నశంకరంపేట ఎలిమెంటల్ పరిశ్రమలో షార్ట్‌సర్క్యూట్‌తో ఎగిసిపడి మంటలు
- రూ.కోటి ఆస్తి నష్టం
- తూప్రాన్ లిమ్రా మోటార్స్ షెడ్డులో 9 కార్లు దగ్ధం..

చిన్నశంకరంపేట/తూప్రాన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లాలో రెండు వేర్వేరు చోట్ల భారీ అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నశంకరంపేట శివారులోని ఎలిమెంటల్ మొలల పరిశ్రమలో శుక్రవారం ప్యాకింగ్ ప్లాంట్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో కార్మికులు బయటకు పరుగులుతీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళాలు అక్కడికి చేరుకుని నాలుగు గంటల పాటు శ్రమించి మంటలను చల్లార్చారు. సుమారు రూ. కోటి ఆస్తి నష్టం జరిగిందని పరిశ్రమ యజమాని రాజేశ్ అగర్వాల్, ప్యాకింగ్ ప్లాంట్ మేనేజర్ జైకిసాన్ వెల్లడించారు.

### మరో ఘటనలో కార్లు..

తూప్రాన్ నర్సాపూర్ చౌరస్తా వద్దగల లిమ్రా మోటార్స్‌లో గురువారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. యజమాని సోయల్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి లాగే కారు మెకానిక్ షెడ్డును మూసేసి ఇంటికి వెళ్లగా అర్ధరాత్రి తరువాత మంటలు చెలరేగుతున్నట్లు అతడికి సమాచారం వచ్చింది. ఈ ఘటనలో 9 కార్లు కాలిపోగా.. సుమారు రూ. 28 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు సోయల్ తెలిపారు. గురువారం అర్ధరాత్రి తరువాత ఓ వ్యక్తి షెడ్డులో సంచరించినట్లు సీసీ పుటేజీల్లో నమోదైందని, అతడి వల్లనే ప్రమాదం జరిగి ఉంటుందని యజమాని ఆరోపించారు. ఆయన ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ శివానందం తెలిపారు.



చిన్నశంకరంపేట ఎలిమెంటల్ మొలల పరిశ్రమలో ఎగిసిపడుతున్న మంటలు

## గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ

మునిపల్లి, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల నాయకుడు రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మునిపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ రామలింగంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ జీపీ వర్కర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు ఇమానియల్, వర్కర్లు రవి, విఠల్ గౌడ్, బిక్షపతి, దశరథ్, శ్రీను, కమలయ్య, లక్ష్మి, సుశీల, చంద్రకళ,చంద్రమ్మ, బాబు, ప్రభాకర్, శివకుమార్, కిష్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ నీరు.. పరిశ్రమకు..!

- రంగాయపల్లికి నెల రోజులుగా సరఫరా బంద్.. రోడెక్కిన మహిళలు



గ్రామస్థులతో మిషన్ భగీరథ ఏఈ శ్రీధర్

మనోహరాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) 25: మనోహరాబాద్ మండలం రంగాయపల్లి, కోనాయపల్లి గ్రామాలకు నెల రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రావడం లేదని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. దీంతో శుక్రవారం రంగాయపల్లి గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో గ్రామ పంచాయితీ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఒక మహిళ కోపంతో నీటి బిందెను పగలకొడుతూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆందోళన విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ ఏఈ శ్రీధర్ అక్కడికి చేరుకుని నీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. గజ్వేల్ నియోజకవర్గం కోమటిబండ నుంచి మిషన్ భగీరథ నీరు గజ్వేల్ చుట్టూ పక్కల గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. కాగా, సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండమైలారం గ్రామంలో నిర్మిస్తున్న ప్రైవేటు కోకాకోలా పరిశ్రమకు మనోహరాబాద్ మండల కేంద్రానికి వచ్చే మిషన్ భగీరథ నీటిని మళ్లించడంతోనే సమస్య ఏర్పడిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమకు నీటి మళ్లింపు విషయమై వారం క్రితం భగీరథ ఏఈ శ్రీధర్ వివరణ కోరగా ఇతర పరిశ్రమల నుంచి నీటిని తక్కువ చేసి కోకాకోలా పరిశ్రమకు తరలిస్తున్నట్లు చెప్పారు.

- నర్సాపూర్‌లో మూడేళ్ల క్రితం రూ.2 కోట్లతో ప్రారంభమైన నిర్మాణ పనులు
- నిధుల కొరతతో ఆగిన వైనం
- రోడ్లపైనే విక్రయాలతో ట్రాఫిక్ ఇక్కట్లు
- నాన్‌వెజ్ వ్యర్థాలతో పరిసరాల్లో దుర్గంధం

# సమీకృత మార్కెట్‌కు మోక్షమెన్నడో?

నర్సాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇదిగో అదిగో అంటూ చెబుతున్న నర్సాపూర్‌లోని సమీకృత మార్కెట్ నిర్మాణ పనుల పరిస్థితి గత మూడేళ్లుగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా తయారైంది. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ఒకే చోట ఏర్పాటు చేసేందుకు నర్సాపూర్ పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణానికి పాత తహసీల్ కార్యాలయ స్థలాన్ని ప్రత్యేకంగా ఎంపిక చేసి రూ.2కోట్లతో మూడేళ్ల క్రితం ప్రారంభించారు.


అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు

## నిధుల లేమి సాకుతో నిలిచిన పనులు

గత ప్రభుత్వంలో ప్రత్యేక నిధులతో మొదట్లో హడావిడిగా పనులను ప్రారంభించినప్పటికీ ఆ తర్వాత నత్త నడకసాగడంతో, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రభుత్వంలో మంజూరైన ప్రత్యేక నిధులు నిలిచిపోయాయి. దీంతో సమీకృత మార్కెట్ పనులను నిధులు లేవనే సాకుతో అలాగే వదిలేశారు. దీంతో ఒకేచోట మార్కెట్ ఏర్పడితే సౌకర్యంగా ఉంటుందని భావించిన పట్టణ ప్రజలకు నిరాశే మిగిలింది. ఉన్నతాధికారులు తరచూ నర్సాపూర్‌లో పర్యటిస్తూ సమీకృతమార్కెట్‌ను పరిశీలించడం, త్వరగా పూర్తి చేయించాలని సూచించడం తప్ప పనులు మాత్రం ముందుకు సాగడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## పద్మవ్యూహాన్ని తలపించేలా ట్రాఫిక్

ప్రతిరోజూ కూరగాయలను ఎస్సీవాడకు వెళ్లే మార్గంలో ప్రధానరోడ్డుకు ఇరువైపుల పెట్టి విక్రయిస్తుండటంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక కూరగాయలు విక్రయించేవారికి వర్షం, ఎండ నుంచి రక్షణ లేక వారి పరిస్థితి అధ్వానంగా తయారైంది. వాహనదారులైతే ఆరోడ్డు వెంట వెళ్లేందుకే జంకే పరిస్థితి నెలకొంది. ప్రతీ శుక్రవారం నిర్వహించే సంత పట్టణంలోని ప్రధాన రోడ్లపైనే ఏర్పాటు చేస్తుండటంతో ఆ రోజు పట్టణంలో స్థానికుల పరిస్థితి అగమ్యగోచరమే. ఇటీవల శుక్రవారం నిర్వహించే సంతను విస్తరిస్తూ గాంధీ విగ్రహం నుంచి ఎస్‌బీఐ బ్యాంకు వరకు కూడా పెట్టుకునేలా చర్యలు తీసుకోవడంతో సంత రోజు ఆసుపత్రి, పోలీస్‌స్టేషన్, బ్యాంకులకు వచ్చి పనులు చేసుకోవాలంటే ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తున్నది. ఇప్పటికైనా సమీకృతమార్కెట్ పనులను పూర్తి చేయించేలా కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


సంతరోజు ప్రధానరోడ్డుపై పరిస్థితి

### రోడ్డుపైనే యథేచ్ఛగా మాంసం వ్యర్థాలు

సమీకృత మార్కెట్ వద్దే మాంసం మార్కెట్ కూడా నిర్మించాలని నిర్ణయించి పోస్టాఫీసు సమీపంలో ఉన్న మున్సిపలిటీకు చెందిన పాత దుకాణ సముదాయంలో ఉన్న మాంసం దుకాణాలను ప్రత్యామ్నాయం చూపకుండానే పూర్తిగా తొలగించారు. దీంతో మూడేళ్లుగా మాంసం దుకాణాలు కూడా పోస్టాఫీసు సమీపంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. దీంతో ఈ ప్రాంతంలో మాంసం వ్యర్థాలను ఇష్టానుసారంగా పడేయడంతో ఆ ప్రాంతం దుర్వాసనతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. సమీకృతమార్కెట్ సంగతేమో కాని కనీసం మాంసం దుకాణాల ఏర్పాటుకు తాత్కాలికంగా అయినా పాత చోటనే షెడ్లు వేసుకునేలా మున్సిపల్ వారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

అల్లాదుర్గం, అక్టోబరు 25. (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముస్లాపూర్ గ్రామశివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ డిపోకు చెందిన బస్సు లింగంపల్లి నుంచి నారాయణఖేడ్ వైపు వెళ్తున్న క్రమంలో సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామానికి చెందిన అలిగే పోచయ్య ముస్లాపూర్ నుంచి టూ వీలర్‌పై రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తుండగా బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో పోచయ్యకు తీవ్రగాయాలు కాగా అంబులెన్స్‌లో జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ బీమ్లా నాయక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పోస్టాఫీసు వద్ద పెన్షన్‌దారుల లొల్లి

రామయంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రామాయంపేట పోస్టాఫీస్‌లో రూ. 16 లొల్లి ముదిరింది. ప్రతినెలా ఇక్కడ పెన్షన్ దారులకు రూ.2016 చెల్లిస్తారు. అయితే రూ.16 చిల్లర లేని కారణంగా శుక్రవారం తిరిగి ఇస్తామని కార్యాలయ సిబ్బంది మహిళా పెన్షన్‌దారులకు చెప్పారు. దీంతో ఒక్కసారిగా పెన్షన్ కోసం వచ్చిన మహిళలు వాగ్వాదానికి దిగారు.

## అంగన్‌వాడీలో కుళ్లిన గుడ్లు పంపిణీ


గుడ్డులో పురుగులు



పాడైన గుడ్లు

శివ్వంపేట, అక్టోబరు 25: అంగన్‌వాడీలో పంపిణీ చేసిన గుడ్లు కుళ్లిపోయిన ఘటన శుక్రవారం రత్నాపూర్‌లో వెలుగు చూసింది. మండల పరిధిలోని రత్నాపూర్ అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ లేకపోవడంతో ఆయా సెంటర్‌ను నిర్వహిస్తుంది. ఈ నెల 15న కాంట్రాక్టర్ సెంటర్‌కు గుడ్లు పంపిణీ చేశారు. అదేరోజు గ్రామానికి చెందిన లింగ మమతకు నలుగురు కూతుర్లకు గానూ సెంటర్‌లో ఆయా 16 గుడ్లను పంపిణీ చేసింది. కాగా గుడ్లను ఉడకపెట్టేందుకు మమత ప్రయత్నిస్తూ అనుమానంతో గుడ్లను పగులగొట్టి చూడగా పురుగులతో కూడిన కుళ్లిన గుడ్లు ఉండడంతో అవాక్కయ్యారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు మమత భర్త సతీష్ తెలిపారు.

## మోడల్ కళాశాలలో గ్రంథాలయం ప్రారంభం

నారాయణఖేడ్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్లసంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ శివార్లలోని మోడల్ డిగ్రీ కళాశాలలో సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. డిగ్రీ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక పోవడంతో అప్పటికప్పుడు డీఎంతో మాట్లాడి రిక్వెస్ట్ బస్టాప్‌ను ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్‌వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్ వివేకానంద్, ఇంచార్జి ప్రిన్సిపాల్ నారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, శంకర్ ముదిరాజ్, మనోహర్, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## నాసిరకంగా కల్వర్టు నిర్మాణం పనులు



నిర్మాణంలో ఉన్న కల్వర్టు, ఇసుక లేకుండానే నాసిరకం కంకరమిక్స్

శివ్వంపేట, అక్టోబరు 25: కల్వర్టు పనులను నాసిరకంగా చేస్తూ ప్రజాధనం వృథా చేస్తున్నారని మండలప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల నుంచి చెన్నాపూర్ సామ్యతండా మీదుగా గూడూరు వరకు 4కిలోమీటర్లు ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్లు ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేసింది. టెండర్ దక్కించుకున్న గుత్తేదార్ రోడ్డు కల్వర్టు పనులు నాసిరకంగా చేస్తున్నాడని, ఇసుక వాడకుండా మొత్తం డస్ట్‌తోనే నిర్మిస్తుండడంతో నిర్మాణం దశలోనే సిమెంటు ఊడిపోతుందని స్థానికులు ఆరోపించారు. పెద్ద పెద్ద మట్టిపేడలతో ఉన్న నాసిరకం కంకర వినియోగిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై డీఈని సంప్రదించగా నాసిరకంగా నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సంగారెడ్డి ఎస్పీ



జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ రూపేష్

సంగారెడ్డి క్రైం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా ఉన్నత చదువులు చదివి తమ తల్లిదండ్రులకు గురువులను గౌరవిస్తూ సమాజంలో ఆదర్శంగా ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో శుక్రవారం రాయల్ కాలేజీ, తేజ కాలేజీల యాజమాన్యం ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో పోలీసుల పాత్రను వారి సేవలను గుర్తుంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూనవేణు, రాయల్ కాలేజీ డైరెక్టర్ కృపానిధి, తేజ కాలేజి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్‌ను ఇష్టంగా అభ్యసించాలి

మెదక్ అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సైన్స్‌ను ఇష్టంగా అభ్యసించాలని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ అనే అంశంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.హుస్సేన్ ప్రారంభించారు. రోబోటిక్స్ భవిష్యత్తులో అనేక మానవ అవసరాలను తీర్చబోతుందని, విద్యార్థులు ఈ అంశంపై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్‌వో మాట్లాడుతూ.. సైన్స్‌ను ఇష్టంగా చదవాలని, తద్వారా మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ జస్వంత్ మాట్లాడుతూ..రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతన పెంపొందించడం లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాలో 47,875 మంది విద్యార్థులు శిక్షణ పొందారన్నారు.

## అధికారుల తీరువల్లే మా తల్లి మృతి

- విలేకరుల సమావేశంలో బాధితుల ఆరోపణ


దుర్గమ్మ (ఫైల్)

పాపన్నపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పౌతికాలేదనే బెంగతోనే దివ్యాంగురాలైన తమ తల్లి మరణించిందని మండలంలోని ఆర్కెల గ్రామానికి చెందిన జన్ముల మోహన్, గౌరమ్మ, మాణెమ్మ, వెంకటమ్మ ఆరోపించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ తండ్రి జన్ముల వెంకయ్య గత ఏడాది నవంబర్‌లో మరణించాడని చెప్పారు. అతని పేరిట ఉన్న 18.5 గుంటల వ్యవసాయ భూమిని తమ తల్లి జన్ముల దుర్గమ్మ పేరిట పౌతీ చేయడానికి స్లాట్ బుక్ చేసుకున్నామన్నారు. ఈ నెల 4న పౌతీ కావాల్సి ఉండగా, 20 రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుకున్నారని వాపోయారు. దివ్యాంగురాలైన తమ తల్లి బుధవారం వరకు కాళ్లరిగేలా తిరిగి తీవ్ర మనోవేదనకు గురై గురువారం రాత్రి మరణించిందని బాధితులు వాపోయారు. అధికారులపై తగిన చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై తహసీల్దార్ సతీష్‌ను వివరణ కోరగా భూమి విస్తీర్ణంలో వ్యత్యాసం ఉండటం వల్ల పౌతీ చేయడంలో ఆలస్యం జరిగిందన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పటాన్‌చెరు, అక్టోబరు, 25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో ఉదయం పది నుంచి ఒంటి గంట వరకు అమీన్‌పూర్ ఫీడర్ పరిధిలోని కేజీఆర్, సాయివిల్లాస్, భరత్‌నగర్, పాత అమీన్‌పూర్ గ్రామ చుట్టుపక్కల కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి 2గంటల వరకు బందంకొమ్ము, నారాయణరెడ్డికాలనీ, వీరారెడ్డి కాలనీ, టీచర్స్‌కాలనీలలో, 2 నుంచి 5 గంటల వరకు శివసాయికాలనీ, భ్రమరాంబకాలనీ, ప్రశాంత్‌కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు.

### నేడు విద్యుత్ వినియోగదారులు ఫోరం సదస్సు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సును ఈ నెల 26న సంగారెడ్డిలోని ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎస్ఈ శ్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, విద్యుత్ హెచ్చు తగ్గుల సమస్యలు, విద్యుత్ బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జాప్యం తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని,వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### పేకాటరాయుళ్లపై కేసు

మునిపల్లి, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బొడశట్‌పల్లి గ్రామంలో గల పొట్టిగారి శ్రీకాంత్ ఇంట్లో పేకాడుతున్నట్లు పక్కా సమాచారంతో శుక్రవారం సాయంత్రం కొండాపూర్ సీఐ చంద్రయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ రాజేష్ నాయక్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ సందర్భంగా 8మందిపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ.48,380తోపాటు 3బైక్‌లు, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

### ధరణి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ఆర్డీవో

చిన్నశంకరంపేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ధరణి పోర్టల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మెదక్ ఆర్డీవో అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో అకస్మికంగా సందర్శించి రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని తహసీల్దార్ మన్నన్‌కు సూచించారు.

### ముగిసిన క్రికెట్ టోర్నీ

కొండాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మెదక్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం చీమలదారి కోనాపూర్‌లోని ఎంపి క్రికెట్ గ్రౌండ్‌లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న లీగ్ మ్యాచ్‌లు శుక్రవారం ముగిశాయి. చివరి రోజు గ్రీన్, పింక్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి గ్రీన్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ధారిత 50 ఓవర్లలో 274 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన పింక్ జట్టు 34.2 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో గ్రీన్ జట్టు మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అండర్-23 కప్ విజేతగా నిలిచింది.



## మెదక్ మున్సిపల్ సమావేశంలో ట్రైనీ అధికారులు


మెదక్ మున్సిపల్ సమావేశం తీరును పరిశీలిస్తున్న ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌లు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌లు క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ట్రైనీ ఐఏఎస్‌లు హాజరు కాగా, పాలకులు వారిని సన్మానించారు. అనంతరం ఏజెండా ప్రవేశపెట్టి కౌన్సిల్ సమస్యలపై చర్చించారు. మెప్మా అధికారులు ప్రభుత్వ పథకాలను అమలు చేసే విషయంలో కౌన్సిల్‌కు సమాచారం ఇవ్వడం లేదని కౌన్సిలర్లు మేడి కళ్యాణి, జయశ్రీలు చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. బోరు అదేవిధంగా వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలపై సభ్యులు సమావేశంలో ప్రశ్నించారు. అనంతరం ప్రియంబుల్‌లోని ఒక్కో అంశాన్ని చైర్మన్ చంద్రపాల్ ఐఏఎస్, ఐపీఎస్‌లకు వివరించారు. కాగా మున్సిపల్ సమావేశానికి వచ్చిన ట్రైనీ ఐఏఎస్‌లు తిరిగి వెళ్లే సమయంలో అక్కడే ఉన్న అధికార యంత్రాంగం పూర్తిగా వారి వెంటే వెళ్లడంతో కౌన్సిలర్లు మండిపడ్డారు. సమావేశంలో కమీషనర్ జానకిరాంసాగర్, వైస్ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు తదితరులున్నారు.

### పలు మండలాల్లో పర్యటన

తూప్రాన్/రామాయంపేట/నర్సాపూర్: శిక్షణలో ఉన్న సివిల్‌సర్వీసెస్ అధికారుల పర్యటన మెదక్ జిల్లాలోని పలు మండలాల్లో శుక్రవారం కొనసాగింది. తూప్రాన్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ట్రైనీ అధికారులు ఐదు బృందాలుగా పరిశీలన చేశారు. మున్సిపల్ కార్యాలయంలో పలు ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా రామాయంపేటలో పశువుల ఆసుపత్రి, రేషన్ షాపుల్లో సరకుల పంపిణీని పరిశీలించారు. నర్సాపూర్ మండలంలోని రుస్తుంపేటలో స్థానిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పంచాయతీకార్యాలయంతో పాటు ఎస్సీ వాడలో పర్యటించి అక్కడ పరిస్థితులను తెలుసుకున్నారు.

## పీఆర్టీయూ భవనానికి నిధులు కేటాయించండి


మంత్రి దామోదర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డిలో పీఆర్టీయూ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ పీఆర్టీయూటీఎస్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ పూర్వ ప్రధాన కార్యదర్శి గుండులక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు మాణయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ సెంటర్ పక్కన కేటాయించిన సంఘం నూతన భవన నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో భాగంగా భూమిపూజకు రావాలని మంత్రిని ఆహ్వానించారు. మంత్రిని కలిసిన వారిలో గౌరవ అధ్యక్షుడు తులసీరాంరాథోడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేవీసింగ్, మన్మదకిషోర్, సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి శాస్త్రీయ విజ్ఞానమే పునాది

మెదక్ అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): శాస్త్రీయ విజ్ఞానమే దేశాభివృద్ధికి పునాది అని పట్టణ సీఐ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గీతా జూనియర్ కళాశాలలో పట్టణ పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాసం- డ్రగ్స్, మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలోని మూఢనమ్మకాలను వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మాంత్రికులు, భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్‌షో ద్వారా విద్యార్థులకు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయకమిటీ సభ్యుడు నరేష్ వివరించారు.

## ముమ్మరంగా 'ఫ్రైడే- డ్రైడే'


కంది: కాశీపూర్‌లోని ఓ ఇంటివద్ద మురికి నీటి నిల్వను పారబోయిస్తున్న డీపీవో సాయిబాబ

కంది/కొండాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబ పేర్కొన్నారు. కంది మండల పరిధిలోని కాశీపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే- డ్రైడేలో ఆయన పాల్గొని గ్రామంలోని పరిసరాలను శుభ్రం చేయించారు. గ్రామంలోని ఇళ్ల ముందు నీటి తొట్లు, పాతటైర్లు, బకెట్లు, డబ్బాల్లో నిల్వ నీటిని తొలగింపజేశారు. మురుగు కాల్వలను పూడికతీయించి, బ్లీచింగ్‌పౌడర్ చల్లించారు. కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి, గొల్లపల్లి, సీహెచ్ కోనాపూర్ గ్రామాలను మండల స్పెషల్ ఆఫీసర్ (ఏడీఏ)వెంకటలక్ష్మి సందర్శించారు. గ్రామాల్లో స్వచ్ఛత పారిశుధ్యం పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## సీఎంను కలిసిన గిరిజా షెట్కార్


హైదరాబాద్‌లో సీఎంతో నేషనల్ సోషల్ మీడియా చైర్మన్ సుప్రియా శ్రీనేత్, గిరిజా షెట్కార్

నారాయణఖేడ్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని నేషనల్ సోషల్ మీడియా చైర్మన్ సుప్రియా శ్రీనేత్, తెలంగాణ సెక్రెటరీ రుచురా చతుర్వేది, తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్‌తో కలిసి కాంగ్రెస్ నేషనల్ స్పోక్స్ మెన్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ కూతురు గిరిజా షెట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి, సోషల్ మీడియా విషయంలో, వివిధ అంశాలపై చర్చించారు.

## పఠనంపై ఆసక్తిని పెంపొందించాలి: డీఈవో

జహీరాబాద్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పఠనం పట్ల అవగాహన కల్పించాలని జిల్లావిద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మార్‌హెచ్‌ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లావిద్యాధికారి మాట్లాడుతూ రీడ్‌సంస్థ సహకారంతో పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలు పఠనాసక్తిని పెంపొందించేందుకు దోహదపడుతాయన్నారు. మునిపల్లి, మొగుడంపల్లి, జహీరాబాద్, కోహీర్, తదితర మండలాలకు చెందిన 30పాఠశాలల్లో రీడ్‌స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

- కల్హేర్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను డీఈవో, సిర్గాపూర్ మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, విద్యాభ్యాసం, మధ్యాహ్న భోజనం నిర్వహణ తీరును హెచ్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు.

## కాలుష్య జలాలతో మృతిచెందిన గేదెల యజమానులకు పరిహారం

జిన్నారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కాలుష్యకారక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని పీసీబీ అధికారులకు సూచించామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఇటీవల పరిశ్రమల కాలుష్య జలాలు తాగి పాడి గేదెలు మృతితో నష్టపోయిన గడ్డపోతారం పంచాయతీ కిష్టాయ్యపల్లి గ్రామానికి బాసెట్టి సాయికుమార్‌కు రూ.16లక్షల నష్ట పరిహారం చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. రెండు నెలల క్రితం సాయికుమార్‌కు చెందిన 18పాడి గేదెలు కలుషిత జలాలు తాగి మరణించగా.. ఎమ్మెల్యే, స్థానిక నాయకులు పరిశ్రమల సమాఖ్యతో చర్చలు జరిపి బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రకాశంచారి, నీరుడి శ్రీనివాస్, నాయకులు బాసెట్టి రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వింధ్య ఆర్గానిక్స్‌లో నూతన వేతన ఒప్పందం అమలు

జిన్నారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బొల్లారం పారిశ్రామికవాడలోని వింధ్య ఆర్గానిక్ పరిశ్రమలో నూతన వేతన ఒప్పందం కుదిరింది. ఈ మేరకు పరిశ్రమ యాజమాన్యం, కార్మికుల మధ్య 10,100రూపాయల వేతన ఒప్పందం అమలుకు నిర్ణయం తీసుకున్నారని పరిశ్రమ కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులు, కార్మిక సంఘం నాయకులు వేతన ఒప్పంద అమలు పత్రాలను అందజేశారు. కార్మిక సంక్షేమం కోసం వేతన ఒప్పందం అమలు చేసిన యాజమాన్యానికి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాస్కర్‌రావు, రమేష్, సతీష్, శంకర్, కృష్ణమోహన్, మల్లికార్జున్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులమేంటి.. ఆదాయమెంత?

(5వ పేజీ తరువాయి)

2011లో నిర్వహించారు. ఆ సమయంలో ఎస్సీ, ఎస్టీల జనాభాను మాత్రమే సర్కార్ ప్రకటించింది. బీసీ జనాభా ఎంతుందనే వివరాలు వెల్లడించలేదు. దాంతో తమ జనాభా గుర్తించేందుకు సర్వే నిర్వహించి దామాషా ప్రకారం రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాలు ఆందోళన చేపడుతూనే వస్తున్నాయి. ఇటీవల పంచాతీయ ఎన్నికలు జరగాల్సిన ఉండగా.. బీసీల లెక్క తెల్చాకే వాటిని నిర్వహిస్తామని ప్రకటించిన ప్రభుత్వం బీసీ కమిషన్‌ను కూడా నియమించింది.

### జిల్లా జనాభా వివరాలు...(2011 లెక్కల ప్రకారం)

మెదక్ జిల్లాలో 7,66,153 మంది జనాభా ఉండగా.. పురుషులు 3,78,019, మహిళలు 3,88,134 మంది ఉన్నారు. ఎస్సీలు 1,27,512(16.6 శాతం), ఎస్టీలు 72,900(9.5శాతం) ఉండగా.. మొత్తం కుటుంబాలు 1,68,365 ఉన్నాయి.కసరత్తు చేస్తున్నాం: బద్రినాథ్, జిల్లా ఇంచార్జి చీఫ్ ప్లానింగ్ అధికారి, మెదక్. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సమగ్ర కుల, ఆర్థిక, సామాజిక సర్వే నిర్వహించేందుకు అవసరమైన కసరత్తు చేస్తున్నాం. ఎన్యుమరేషన్ బ్లాక్‌లను గుర్తించాం. సర్వే నిర్వహణకు అవసరమైన సిబ్బంది వివరాలను సేకరించాం. కలెక్టర్ ద్వారా నివేదికను ప్రభుత్వానికి పంపిస్తాం. కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వేను పకడ్బందీగా చేపట్టేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం..

## ప్రతీ గ్రామపంచాయతీలో కొనుగోలు కేంద్రం


నర్సాపూర్ మండలం తుజాల్‌పూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కల్హేర్/పెద్దశంకరంపేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ నియోజకవర్గంలో ధాన్యం పండించే ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. కల్హేర్ మండలంలోని బీబీపేట, ఫత్తేపూర్, సిర్గాపూర్ మండలంలోని పోచాపూర్, బొక్కస్‌గామ్ గ్రామాల్లో, అదేవిధంగా పెద్దశంకరంపేట మండల పరిధిలోని శివాయపల్లి, వీరోజిపల్లి, బూర్గుపల్లి, జమ్మికుంట, గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.

- పటాన్‌చెరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పటాన్‌చెరు, ముత్తంగి వ్యవసాయ సహకార సంఘాల ఆవరణలో వరిధాన్యం కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోకూడదని సూచించారు.
- నర్సాపూర్/హత్నూర, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలంలోని గూడెంగడ్డ,చిన్నచింతకుంట, రెడ్డిపల్లి, మంతూరు, కాజీపేట, తుజాల్‌పూర్, బ్రాహ్మణపల్లి గ్రామాలతో పాటు హత్నూర మండలంలోని చీక్‌మద్దూర్, సికింద్లాపూర్, హత్నూర, నాగులదేవులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.